ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

❖ ఆగం కావొద్దు..

సోన్, నవంబర్ 22 : ఎద్దు, ఎవ్వసం ఉన్నోళ్లకే తెలుస్తాయి ఎన్ని కష్టాలుంటాయో. పొద్దున లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు ఎన్నో తిప్పలు పడుతాం. కేసీఆర్ రైతు కావడంతో రైతుల కష్టాలను గుర్తించే 24 గంటల కరెంటు ఇచ్చిండు. అప్పటి నుంచి పంటలు బాగా పండి మా బతుకులు బాగుపడ్డాయి. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు 7 గంటల కరెంటు ఇచ్చినా అది ఎప్పుడు వచ్చేదో.. ఎప్పుడు పోయేదో తెలిసేది కాదు. ఆగమోళ్ల మాటలు విని కాంగ్రెస్‌కు ఓటేస్తే మన బతుకులు ఆగమైపోతయ్. అందుకే రైతులందరూ కూడా 24 గంటల కరెంటు, లక్ష రుణమాఫీ, రైతుబంధు, బీమా వంటి పథకాలను తీసుకొచ్చిన వారికే మద్దతు ఇవ్వాలి.

- ప్రదీప్, రైతు, సోన్

❖ మళ్లీ ఆత్మహత్యలకు ఆజ్యం పోసినట్టవుతుంది..

బాసర, నవంబర్ 22 : నాకు ఆరెకరాల భూమి ఉంది. పదేండ్ల కింద కరెంటు లేక పోవడంతో పంటలు పండక భూముల ధరలు ఎకరానికి రెండు లక్షలే ఉండే. ఇప్పుడు 24 గంటల కరెంటు ఉండడంతో పంటలు మంచిగా పండుతున్నాయి. దీంతో భూముల ధరలు ఎకరానికి రూ. 20 లక్షలు పలుకుతున్నాయి. లక్షాధికారి నుంచి నేను కోటీశ్వరుడిని అయ్యా. పదేండ్ల కాలంలో ఆర్థికంగా అభివృద్ధి చెందాం. కాంగ్రెసోళ్ల చెప్పే మాటలు నమ్మద్దు. మళ్లీ రైతుల ఆత్మహత్యలు పెరుగతాయి. **- సంజు, కిర్గుల్ (బి), బాసర మండలం**

❖ మేం బాగుపడడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదు..

బాసర, నవంబర్ 22 : రైతులు బాగుపడడం కాంగ్రెస్ నాయకులకు ఇష్టం ఉండదు. మూడు గంటల కరెంటుతో మా పొలాలు సాగు కావు. నాకున్న నాలుగెకరాలు గత పదేండ్ల క్రితం వరకు పడావుగా ఉంటుండే. సీఎం సార్ 24 గంటల కరెంటు ఉచితంగా ఇస్తుండడంతో యేటా రెండు పంటలు పండిస్తున్నాం. కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంటిచ్చి 10 హెచ్‌పీ మోటర్లు పెట్టిస్తామంటున్నరు. రైతులందరం ఒకేసారి 10 హెచ్‌పీ మోటర్ ఆన్ చేస్తే ట్రాన్స్‌ఫార్మర్ పేలి పోతుంది. తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు 24 గంటలు ఇస్తున్నది. మళ్లీ కాంగ్రెసోళ్ల వస్తే మా బతుకులు ఆగం అవుతాయి. **- అన్వర్, కిర్గుల్ (బి), బాసర మండలం.**

❖ సీఎం కేసీఆర్‌తోనే విద్యుత్ సమస్యకు చెక్..

దస్తురాబాద్, నవంబర్ 22 : 2014 ముందు ఉన్న పరిస్థితి అందరికీ దారుణంగా ఉండే. గత కాంగ్రెస్ పాలనలో కరెంట్ రెండు, మూడు గంటలు వచ్చి పోయేది. ఆ సమయంలో రైతులు రాత్రులు చేలల్లో, పొలాల్లో పడిగాపులు కాస్తుండే వారు. కాంగ్రెస్ సోళ్ల అంటున్న మూడు గంటల కరెంట్ పంటలకు సరిపోదు. ఒక్క మడి అయిన తడువదు. ఇప్పుడు ఉన్న 24 గంటల కరెంటే చాలా బాగుంది. నాడు సీఎం కేసీఆర్ ఇచ్చిన వాగ్దానంలో భాగంగానే పంటలకు 24 గంటల ఉచిత కరెంట్ అందుతుంది. నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం ఏర్పాడితే రాష్ట్రం అంధకారంలోకి వెళ్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ కొన్ని నెలల్లోనే విద్యుత్ సమస్యను పరిష్కరించారు. 10 హెచ్‌పీల మోటరు బిగించుకోవడం రైతులకు సాధ్యం కాదు. కాంగ్రెస్ రైతులను ముంచే మాటలు చెబుతున్నవి. వారి మాటలు నమ్మితే రైతులకు చీకటి రోజులు తప్పవు.

- నల్లపు సత్తన్న, రైతు (ముస్యాల)

❖ గుణపాఠం చెబుతాం..

దస్తురాబాద్, నవంబర్ 22 : కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంటు ఇస్తమంటున్నరు. అది ఏ మూలకు సరిపోతది. ఎకరం భూమైనా పారుతదా. ఇలా అవగాహన లేకుండా మాట్లాడితే ఎలా. ప్రజలు ఎవరు కాంగ్రెస్ మాటలను నమ్మరు లేదు. అర్థం పర్థం లేకుండా మాట్లాడడాన్ని అన్నదాతలు గ్రహిస్తున్నరు. చెప్పాల్సిన సమయంలో సరైన విధంగా చెబుతారు. వాళ్లు ఎంత మొత్తుకున్నా ప్రజలు దరి చేరనీయడం లేదు. ఇగ, 10 హెచ్‌పీ మోటర్లు పెడుతరంట. అసలు 10 హెచ్‌పీ అంటే ఏమిటీ? దేనికి వాడుతరు? మనియోగం ఎలా ఉంటది? నీరు ఎలా వస్తది? అసలు మన వద్ద ఏ హెచ్‌పీ వాడుతున్నరో వారికి తెలుసా? ఇలా అవగాహన లేకుండా ఇష్టారాజ్యంగా ఎవరి ఇష్టం వచ్చినట్టు వారు మైకులున్నయ్ కదా అని నెత్తి, నోరు మొత్తుకుంటున్నరు. ఇది సరికాదు.

- కొప్పె వెంకటి, రైతు, దస్తురాబాద్.



..ఎందుకివ్వాలి ఒక్క చాన్స్

గిప్పటికే పదకొండు సార్లిచ్చి నిండా మునిగినం..

- ఏం ఒరుగబెట్టిన్రు.. మమ్మల్ని అప్పుల పాలు జేసిన్రు..
- ఎవుసం వదిలేసి కుటుంబం అంతా కూలీలుగా మారినం..
- గిప్పుడేమో మళ్ల మూడు గంటల కరెంటని వస్తున్నరు..
- 10 హెచ్‌పీ మోటర్లు పెడితే లచ్చ కర్చయితది.. మీరిస్తరా..
- కాంగ్రెస్ నాయకులను ప్రశ్నిస్తున్న రైతన్నలు..

నిర్మల్, నవంబర్ 22(నమస్తే తెలంగాణ) : రైతులపై లక్షల రూపాయల ఆర్థిక భారం మోపి, అప్పుల ఊబిలోకి నెట్టాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నదని రైతులు మండిపడుతున్నరు. మూడు గంటల కరెంట్ సరిపోతదని మేం చెప్పినమా.. 10 హెచ్‌పీ మోటార్లు కావాలని అడిగినమా.. అని నిలదీస్తున్నరు. మాకు తెలిసినంత వరకు వ్యవసాయానికి 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లు సరిపోతాయంటున్నరు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టి దానికి కావాల్సిన పైపులు, వైర్లు, స్టార్టర్లు అన్ని కొత్తవి కొనాల్సిండేనని, వీటన్నింటికీ లక్ష రూపాయల కంటే ఎక్కువ అవుతుందని చెప్తున్నరు. అంత మొత్తం కావాలంటే అప్పు తేక తప్పదని.. కోరికోరి కొరవితో తల గోక్కోవాలా అని ప్రశ్నిస్తున్నరు. వ్యవసాయం ఎట్లా చేయాలే మాకు తెలుసునని.. ఆ కాంగ్రెసోళ్లు చెప్పే కల్లబొల్లి మాటలు వింటే కరెంట్ కష్టాలు తప్పవని హెచ్చరిస్తున్నరు. 24 గంటలకు బదులు 3 గంటల కరెంట్ మాత్రమే ఇస్తమన్నందుకా.. అవసరం లేకున్నా 10 హెచ్‌పీ మోటర్లతో ముమ్ముములు ముంచాలని కుట్రలు చేస్తున్నందుకా.. ఎందుకు కాంగ్రెసుకు అవకాశం ఇవ్వాలని ప్రశ్నిస్తున్నరు. పెద్ద మోటరు పెడితే బావులు, బోర్లలో నీరు త్వరగా అడుగుటుతాయని, మూడు గంటలు మాత్రమే వచ్చి పోయే కరెంట్‌తో మోటర్లు కాలిపోతయంటున్నరు. అదే జరిగితే నీటి కోసం ఏడవక తప్పదని, మోటర్ రిపేర్లకు, కూలీలకు ఫైన్ కట్టక తప్పదని ఆవేదన చెందుతున్నరు. కాంగ్రెస్ కరెంట్ కుట్రలపై రైతులతో మాట్లాడి 'నమస్తే తెలంగాణ' అందిస్తున్న ప్రత్యేక కథనం..

❖ బుద్ధి చెబుతాం..

తానూర్, నవంబర్ 22 : వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్‌కు సరైన సమయంలో బుద్ధి చెబుతాం. తెలంగాణలో రైతన్నలు ఎక్కువగా బోరుబావులపై ఆధారపడి వ్యవసాయం చేస్తారు. మూడు గంటల కరెంటు చాలన్న రేవంత్‌రెడ్డికి వ్యవసాయంపై అవగాహన లేదు. సీఎం కేసీఆర్ స్వయంగా రైతు కావడం వల్ల రైతుల కష్టాలు తెలుసుకున్నారు. మాకు మూడు గంటలు వద్దు.. 24 గంటల కరెంటు కావాలి. మూడు పంటలు పండాలి. రైతులు సంతోషంగా ఉండాలి. ఇలా ఉండాలంటే మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావాలి. కేసీఆర్‌కే మద్దతు తెలుపుతం. **- మారుతి పటేల్, రైతు, ఉమ్రి(కే)**

❖ కాంగ్రెస్‌కు చాన్స్ ఇస్తే అథోగతే..

మామడ, నవంబర్ 22 : కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పిన మాటలు నమ్మి అవకాశం ఇస్తే రైతులకు మళ్లీ కరెంట్ తప్పుతు. రాత్రిపూట పొలాలకు పోవాల్సిన పరిస్థితి వస్తుది. మూడు గంటల కరెంటు చాలంటున్న రేవంత్‌రెడ్డికే రైతుల సమస్యలు తెలియవు. నాడు కాంగ్రెస్ పాలనలో కరెంట్ సరిగా రాక పొలాలు పండక ఇబ్బందులు పడ్డాం. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక వ్యవసాయానికి ఉచితంగా 24 గంటలు కరెంట్ ఇస్తున్నరు. దీంతో పంటలు పండించుకుంటున్నం. ఇప్పుడేమో కాంగ్రెస్ నాయకులు మూడు గంటలు కరెంట్ చాలు అంటున్నరు. ఇట్లయితే పంటలు పండించలేం. **- ఎర్రోల్ల రాజేశ్వర్, రైతు, పొన్కల్, మామడ**

❖ ఎవుసం బంద్ జేయాల్సిందే..

పెంచి, నవంబర్ 22 : కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం చేసేందుకు చేనుకు పోయి కరెంటు ఎప్పుడు వస్తదో నని ఎదురు చూసుకుంటూ అర్ధరాత్రి వరకు చేనులోనే ఉండేది. ఎప్పుడో గంట సేపు వచ్చేది. రాత్రుల్లో కరెంటు ఇవ్వడంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పురుగు పూసి మధ్య భయం భయంగా పంటలకు నీరందించేవాళ్లం. సీఎం కేసీఆర్ రైతుల కష్టాలను గుర్తించి 24 గంటలు నాణ్యమైన కరెంటును ఇస్తున్నడు. ఇప్పుడు కాంగ్రెసోళ్లు రైతులకు మూడు గంటల కరెంటు సరిపోతదని అంటున్నరు. మూడు గంటల కరెంటు ఇస్తే ఎవుసం బంద్ జేసుకొని కూలీ పనులకు పోవాలే. 75 ఏండ్ల కాలంలో కాంగ్రెస్ చేసింది ఏమి లేదు. కాంగ్రెస్ పార్టీని నమ్మే ప్రసక్తేలేదు. రైతుల కష్టాలను తీర్చే బీఆర్ఎస్ ప్రభుత్వానికే మద్దతిస్తాం. **- ఆరే రాజేందర్, రైతు, పెంబ**

❖ కరెంట్ కష్టాలు గుర్తొస్తే కన్నీళ్లాగవు..

దిలావర్‌పూర్, నవంబర్ 22 : పదేండ్ల కాలం నాటి కరెంట్ కష్టాలు గుర్తొస్తే కన్నీళ్లు ఆగడం లేదు. రాత్రిపూట పొలం వద్దకు పోయి పడుకుంటే ఎప్పుడు ఏమవుతుందో అనే భయం ఉండేది. రాత్రిపూట కరెంటు వచ్చినా ఎప్పుడు పోతుండెనో తెలిసేది కాదు. దీంతో తడిసిన వద్దనే పొలం తడిసేది. అప్పటి కాలాన్ని తలుచుకుంటే చాలా భయమేస్తుంది. పొలం వద్ద పడుకున్నప్పుడు పాముకాటుకు నా మిత్రులే చనిపోయారు. నేను కూడా చాలా రోజులు పంట ఎండినా మంచిదేనని పొలం వద్దకే పోలేదు. అలా కూడా నష్టపోయా. మాకద్దు ఈ మూడు గంటల కరెంట్, 10 హెచ్‌పీ మోటర్లు. 24 గంటల ఉచిత కరెంటుతోనే ఆర్థికంగా బలోపేతం అయ్యాం. **- బోజారెడ్డి గుండంపల్లి, దిలావర్‌పూర్**

❖ రైతులు బాగుపడడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదు

మామడ, నవంబర్ 22 : రైతులు బాగు పడడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదు. మూడు గంటల కరెంట్‌తో పొలాలు సాగు కావు. బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇస్తడంతో 5 హెచ్‌పీ మోటర్లు వాడుతున్నం. రైతులందరూ ఒకేసారి 10 హెచ్‌పీ మోటర్లను చాలు చేస్తే ట్రాన్స్‌ఫార్మర్ పేలి, సబ్‌స్టేషన్‌పై భారం పడుతుంది. దీంతో ఇండ్లలో కూడా కరెంట్ కష్టాలు వస్తాయి. సీఎం కేసీఆర్ పుణ్యమాని పంటలు మంచిగ పండుతున్నయ్. కష్టపడి తెచ్చుకున్న తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లలో గతంలోని ఇబ్బందులన్నీ తొలిగిపోయాయి. రైతులమంతా ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నాం. కాంగ్రెస్ నాయకుల మాటలు వింటే మళ్లీ ఆగమై గోసపడుతం. **- రామెల్ల రాజేశ్వర్, రైతు, కమల్‌కోట్, మామడ మండలం.**

రద్దు చేస్తామనడం సిగ్గుచేటు

లక్ష్మణచాంద, నవంబర్ 22 : రైతులకు ఉపయోగకరమైన ధరణిని కాంగ్రెసోళ్లు రద్దు చేస్తామనడం సిగ్గుచేటు. దశాబ్దాలుగా నెలకొని ఉన్న భూ సమస్యలకు ధరణి పరిష్కారం చూపింది. భూములు కొనుగోలు చేసిన రైతులు రిజిస్ట్రేషన్ అప్రేసుకు రెండు రోజులు నడిస్తేగాని రిజిస్ట్రేషన్ అయ్యేది కాదు. తరువాత పట్టా కావడానికి వీఆర్‌వోల చుట్టూ తిరగాల్సి వచ్చేది. లంచం ఇవ్వనిదే రిజిస్ట్రేషన్ అయ్యేది కాదు. వీఆర్‌వో, ఎంఆర్‌వోలకు రైతులు తడిపినా పట్టాలు అయ్యేవికాదు. అటువంటి వ్యవస్థకు సీఎం కేసీఆర్ మార్గం చూపింది. ఒకే చోట రిజిస్ట్రేషన్, పట్టాలు వచ్చేటట్లు చేసింది. అటువంటి వ్యవస్థను కేసీఆర్ తీసుకొస్తే.. కాంగ్రెసోళ్లు రద్దు చేస్తామంటున్నరు. రైతులు వారి మాసాలను గమనించి తరిమికొట్టాలే. లేకపోతే మోసపోతం.

- దోడ నర్సారెడ్డి, మునిపెల్లి, లక్ష్మణచాంద మండలం

కాంగ్రెస్ 'కాలం'.. పదేండ్లు వెనక్కే..

కౌలుదారు 'కాలమ్'తో రైతులకు అరిగోస తప్పదు..

- అధికారులు, కోర్టుల చుట్టూ తిరిగే దుస్థితి మళ్లీ రావొద్దు..
- రైతుల తలరాతలు మార్చే హక్కు ఇంకొకడికి ఎందుకియ్యాలే..
- పైరవీలు, కొట్లాటలు, గొడవలు మాకెందుకు?

నిర్మల్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ) : పటేల్, పట్వారీ వ్యవస్థ, ఆ తర్వాత వచ్చిన రెవెన్యూ వ్యవస్థ.. ఏదైనా సరే రైతులను ఏడిపించినయ్. అధికారులు రాత్రికి రాత్రి పట్టాదారుల పేర్లు మార్చి రైతుల బతుకులను ఆగం చేసేటోళ్లు. రాత పద్ధతిలో ఉన్న రికార్డుల్లో, పహాణీల్లో ఇష్టం వచ్చినట్టు మార్పులు-చేర్పులు చేసేటోళ్లు. ఆయన పెన్ను పట్టి రాసిందే భూమి. గీసిందే హద్దు. రైతులకు తమ పేరు మీద ఉన్న భూమి వేరేటోళ్ల పేరిట మారిందన్న విషయం కూడా తెలియదు. అక్కరకో, ఆడబిడ్డ పెండ్లికో, కొడుకు చదువుకో భూమి అమ్ముకుందామని చూసే సరికి వాళ్ల పేరిట భూమి ఉండేది కాదు. అప్పుడు మొదలయ్యేది అసలు కథ.. ఎవ్వసం పక్కన పెట్టి రెవెన్యూ ఆఫీసుల చుట్టూ, వీఆర్‌వోల చుట్టూ తిరుగుడనే సరిపోయేది. భూమి కోసం పైరవీలు కొట్లాటలు, గొడవలు, పోలీస్‌స్టేషన్‌లో పంచాయితీలు.. ఇవేవి తెగక పోతే కోర్టు దాకా పోక తప్పేది కాదు. కోర్టుకు పోయిన ముచ్చట ఎంతకూ తెగక అరిగోస పడాల్సి వచ్చేది. గప్పట్ల ఈ పంచాయితీలన్నీ పహాణీలో ఉన్న 81 కాలమ్స్‌తో మొదలయ్యేది. ముందుగా పహాణీలో ఉన్న అనుభవదారుకాలంలో భూమి యాజమానిగా ఉన్న రైతు కాకుండా మరొకరి(కబ్జా దారు) పేరు ఎక్కించేటోళ్లు. అది జరిగిన ఏడాదిలోపూ రైతు పహాణీ చెక్ చేసుకోలేదా.. వచ్చే ఏడాదికి అనుభవదారు పట్టాదారు అయ్యేటోడు. అసలు పట్టాదారు రోడ్డున పడేటోడు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ గీ పనే చేస్తనని చెప్పుకొని ఓట్లు అడుగుతున్నది. అనుభవదారు (కౌలు)దారు కాలమ్ తీసుకుపచ్చి రైతులను మళ్లోసారి మోసం చేయాలని చూస్తున్నది. భూమిని అమ్ముకోవాలన్నా, కొనాలన్నా.. రైతు వచ్చి వేలిముద్ర పెడితే గానీ సాధ్యం గానీ డిజిటల్ వ్యవస్థ ధరణిని రద్దు చేస్తామంటున్నది. ధరణిని తీసేసి మళ్లీ రాత పుస్తకాలు తెచ్చి, వీఆర్వోలను పెట్టి, కౌలుదారు కాలమ్ తీసుకొచ్చి.. లంచం ఇస్తే చాలు హక్కుదారుల పేర్లను మార్చే వ్యవస్థను తీసుకురావాలని కుట్రలు పన్నుతున్నది. పదేళ్లకిందట తెలంగాణలో ఎలాంటి పరిస్థితి ఉండెనో.. అదే మళ్ల తీసుకురావాలని చూస్తున్న కాంగ్రెసుకు పొరపాటున అవకాశం ఇచ్చినా.. తమను నట్టేట ముంచుడు ఖాయమని రైతులు భయపడిపోతున్నరు. మా తలరాతలు మార్చే హక్కు ఇంకొకడికి ఎందుకియ్యాలే.. పైరవీలు, కొట్లాటలు, గొడవలు మాకెందుకు.. ఇవన్నీ తీసుకొచ్చే కాంగ్రెస్ కాలం వొద్దే వద్దు అని తెగేసి చెప్తున్నరు. ధరణి తీసేస్తామంటున్న మోసకారి కాంగ్రెస్‌పై రైతుల అభిప్రాయాలు..

❖ అవకాశం ఇయ్యం.

సారంగాపూర్, నవంబర్ 22 : రైతుల భూ హక్కుల కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ దందా మొదలైతది. కాంగ్రెస్ వాళ్లు అందుకే ధరణి పోర్టల్‌ను తీసేస్తమని పదే పదే చెబుతున్నరు. గత కాంగ్రెస్ పాలనలో భూమికి సంబంధించి ఏ పని కావాలన్నా దళారులను ఆశ్రయించి లంచం ముట్టజెప్పాల్సి వచ్చేది. భూముల పట్టాల విషయంలో పట్వారీలు లంచాలు తీసుకుంటున్నారేని పట్వారీ వ్యవస్థను కేసీఆర్ తీసివేసి మంచి పని చేసిండు. ధరణి వచ్చిన తరువాత భూముల పట్టాపాస్ పుస్తకాలు పక్కాగా ఉన్నాయి. భూ యజమానికి తెలియకుండా పేరు మార్పు జరిగే అవకాశం లేదు. కాంగ్రెస్ పార్టీ ధరణిని తీసేస్తే భూములు మళ్లి తారుమారు అవుతాయి. ధరణి ఉండాలంటే తప్పకుండా కాంగ్రెసుకు అవకాశం ఇవ్వద్దు.

- చెట్ల భూమన్న, రైతు, స్వర్ణ, సారంగాపూర్ మండలం

❖ రైతు వ్యతిరేకి..

సారంగాపూర్, నవంబర్ 22 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెవెన్యూ వ్యవస్థలో మళ్లీ పాత పద్ధతి తెస్తామంటున్నది. పటేలు, పట్వారీ వ్యవస్థ వస్తే రైతులకు గోసే మొదలైనట్లే. పట్టాదారు స్థానంలో తిరిగి అనుభవదారు, మాన్యం దారు కాలమ్‌లు పెట్టడంతో నిజమైన పట్టాదారుకు తిప్పలు తప్పవు. గత కాంగ్రెస్ కాలంలో భూములపై హక్కులు పొందిన వారికే తిరిగి ఎందుకు పట్టాలు ఇస్తరు. పట్టాలు ఉన్న నిజమైన రైతుల పరిస్థితి ఏం కావాలే. వారికే పట్టాలు ఇస్తామనడం కాంగ్రెస్ వారికే తెలివి తక్కువ తనాన్ని బయటపెడుతున్నది. రైతు వ్యతిరేకే కాంగ్రెస్ పార్టీని తరిమికొడితే రాష్ట్రం బాగుపడుతది. రైతుల ప్రశాంతతను చెదరగొట్టేలా కాంగ్రెసోళ్ల మాటలు ఉన్నాయ్. ఈ ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు మద్దతిచ్చి మూడోసారి ముఖ్యమంత్రిని చేద్దాం.

- గడ్డం శివారెడ్డి, రైతు, స్వర్ణ, సారంగాపూర్ మండలం.

❖ భూములు కబ్జాదారుల చేతుల్లోకి వెళ్తాయి..

తానూర్, నవంబర్ 22 : కాంగ్రెస్ హయాంలో దళారులు తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయించేవారు. ఇప్పుడు ధరణితో నకిలీ రిజిస్ట్రేషన్లకు అవకాశం లేదు. గతంలో లంచాలిచ్చినా నెలల కొద్ది తాహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరిగే వాళ్లం. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇంట్లోనే కూర్చొని మన భూమి ఎక్కడ ఉంది. ఎలా ఉందని చూసుకో గలుతున్నం. మళ్లీ దగాకోరు కాంగ్రెసోళ్లు అన్నదాతలను ఆగం పట్టించడానికి వస్తున్నరు. ధరణిని తీసేస్తామంటున్నరు. కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే రైతుల భూములు కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లడం ఖాయం.

- శ్రీనివాస్‌రెడ్డి, రైతు, కోలూర్

❖ వడ్లు కొనుడు కష్టమే

ధరణి పోర్టల్ తీసేస్తామంటే రైతులు పండించిన ధాన్యాన్ని ఎవరు కొంటరు. మద్దతు ధర ఎవరిస్తరు. ధరణి పోర్టల్ తహసీల్దార్, వ్యవసాయ కార్యాలయ అధికారుల చద్ద ఉండడం వల్ల ప్రతి గింజను తెలంగాణ సర్కారు కొంటున్నది. మరీ కాంగ్రెసోళ్లు ధరణిని ఎత్తేస్తే రైతులకు చాలా కష్టం అవుతుంది. ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమవడం కష్టం అవుతుంది. రైతుబంధు, రైతుబీమా డబ్బులు అందవు. మళ్లీ పాత పద్ధతే వస్తది. ఏ రోజు కూడా కాంగ్రెసోళ్లు కర్షకులకు మంచి చేయలేదు. గిప్పుడు మంచి చేస్త మంటే ఎలా నమ్మేది. ఎవరు కూడా వారిని నమ్మడం లేదు.

- తుల భోజన్న, రైతు, జామ్.

❖ భూ రికార్డులు తారుమారవుతాయి..

లోకేశ్వరం, నవంబర్ 22 : ప్రస్తుతం ఉన్న ధరణిని రద్దు చేసి పాత రెవెన్యూ విధానాన్ని తీసుకొస్తామని కాంగ్రెస్ అంటున్నది. అట్లా చేస్తే రైతులకు ఇబ్బందులు తప్పవు. భూమి రికార్డులు తారుమారయ్యే ప్రమాదం ఉంది. అధికారులు చేసే చిన్న పొరపాట్లకు రైతులకు ఇబ్బంది అవుతది. దాన్ని సరి చేయడానికి ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తది. సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణితో భూ రికార్డుల బెడద తప్పింది. అమ్మకాలు, కొనుగోళ్లు సులభమయ్యాయి. కాంగ్రెస్ ధరణి తీసేస్తే కథ మళ్లీ మొదటికే వస్తది. ప్రకాంతంగా ఉన్న పల్లెల్లో గొడవలు మొదలవుతాయి. ఈ చిన్న తప్పులను సరిదేయాలంటే దళారులను ఆశ్రయించాల్సి వస్తది. ధరణి ఉంటేనే రైతులకు మేలు జరుగుతది.

- నల్కంగ్గొరావు, రైతు, గడ్‌చాంద.

❖ రికార్డులు మారుస్తరు

దస్తురాబాద్, నవంబర్ 21 : సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ధరణిని రద్దు చేసి పాత భూమాత పేరిట పోర్టల్‌ను తీసుకొస్తానని చెబుతున్నది. భూమాత అంటే పాత పద్ధతిలో పోర్టల్‌ను రూపొందిస్తామని ప్రకటించాడు. అదే జరిగితే పటార్లీలు దబ్బులకు ఆశపడే ఒక రైతు భూమి, ఇంకో రైతు పేరిట రాస్తారు. ఇష్టారీతిన రికార్డులు కూడా మారుస్తారు. ఫలితంగా సామన్య ప్రజలు, రైతులు ఇబ్బందులకు గురవుతారు. పహాణీల్లో రాత్రికి రాత్రే రికార్డులు మారే దుస్థితి వస్తది. సీఎం కేసీఆర్ ధరణితో పీటర్సైంటితో చెక్ పడింది. భూములు భద్రంగా ఉన్నాయి. **- ఉట్నూకాని శ్రీధర్, రైతు, భూత్కూర్.**